## గత పాలకుల తప్పిదాలతో కోట్ల ప్రజాధనం వృథా



వివరాలు మెయిన్‌లో...


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం | 19 మే, 2025 | పేజీలు : 06


# రైతులకు భరోసా..

## ఎరువుల దుర్వినియోగానికి అడ్డుకట్ట..!





**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి:** రైతుల సంక్షేమ కోసం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న భారీ రాయితీలతో కూడిన ఎరువులు కొందరు స్వార్థపరుల చేతుల్లో దుర్వినియోగం అవుతున్న నేపథ్యంలో,ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్రం విప్లవాత్మక చర్యలు చేపట్టింది.పాత తరం మిషన్లలో సరైన వివరాలు నమోదు కాకపోవడంతో అర్హులైన రైతులు నష్టపోతుండగా,దీనిని నివారించేందుకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఈ పాస్ మిషన్లను ఉచితంగా పంపిణీ చేయాలని నిర్ణయించింది.కేంద్ర ప్రభుత్వ సహకారంతో దాదాపు 2025 ఎరువుల కంపెనీలు 50 నుంచి 90 శాతం వరకు రాయితీలను అందిస్తున్నాయి. అయితే,పాత మిషనలో సరైన సిగ్నల్ లేకపోవడంతో రైతుల నుంచి కచ్చితమైన సమాచారం నమోదు కాలేదు.ఈ కారణంగా, రైతులు కాని వారు కూడా ఎరువులను తీసుకెళ్లి తోళ్ల పరిశ్రమలు,ఇతర అవసరాలకు వినియోగించేవారు.దీంతో నిజమైన రైతులకు అందాల్సిన రాయితీ ఎరువులు పక్కదారి పట్టేవి.ఈ సమస్యను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం,ఎరువుల దుర్వినియోగాన్ని అరికట్టడానికి,రైతులకు పూర్తి ప్రయోజనం చేకూరడానికి ఎల్1 స్కానర్‌తో కూడిన పీవోఎస్ ఆండ్రాయిడ్ స్మార్ట్ డివైజ్‌లు,ఈపాస్ మిషన్లను ఉచితంగా పంపిణీ చేయాలని నిర్ణయించింది.ఈ నూతన తరువాయి 2లో

## భక్తులకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యం



ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అగ్రహారం లోని శ్రీ హనుమాన్ దేవాలయం ఆవరణలో రూ.31 లక్షలతో ప్రహారీ(సాలహరము), ఆర్చినిర్మాణానికి శంకుస్థాపన హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

వివరాలు మెయిన్‌లో...

### కాచాపూర్ ఊరచెరువులో

# అక్రమ మట్టి తవ్వకాలు



**ప్రజాపక్షం/శంకరపట్నం:**మండల పరిధిలోని కాచాపూర్ గ్రామంలో గత మూడు రోజులుగా రాత్రనక పగలనక అక్రమ మట్టి తవ్వకాలు యధేచ్ఛగా సాగుతున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ ంగా మట్టి తవ్వకాలు జరిపి అక్రమార్కులు జేబులు నింపుకుంటున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా మట్టిని తరలిస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదు. కాచాపూర్, గద్దపాక కల్వల చెరువులలో అక్రమ మట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. యంత్రాల సహాయంతో మట్టిని తవ్వి ట్రాక్టర్లతో లోడ్ చేయించి అమ్ముకుంటున్నారు. అనుమతులు లేకుండా మట్టి తరలించడంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోం దని ప్రజలు మండిపడుతున్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించకపోవడం వల్లనే అక్రమార్కులు విచ్చలవిడిగా అడ్డు అదుపూ లేకుండా మట్టి తవ్వకాలు యధేచ్ఛగా సాగుతున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

### హడలెత్తిస్తున్న

# మైనర్ల డ్రైవింగ్..



వివరాలు మెయిన్‌లో...

ప్రభుత్వం కఠినంగా అమలు చేస్తున్న నిబంధనలు..
తరచూ ప్రమాదాలు..స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి..
ప్రమాదం జరిగే ప్రాంతాలను గుర్తించి సూచికలు ఏర్పాటు

## తెలంగాణకు ఖర్చు చేసిన నిధులపై శ్వేత పత్రం విడుదలకు సిద్ధం



రోడ్ల కోసమే రూ.లక్షన్నర కోట్లు ఖర్చు చేసినం
రైల్వేల అభివృద్ధికి రూ.33 వేల కోట్లు కేటాయింపు
ఇకనైనా విమర్శలు మాని అభివృద్ధికి సహకరించండి
గుల్జార్ హౌస్ ఘటన మనసును కలిచివేసింది.
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

వివరాలు మెయిన్‌లో...

# విగ్రహ ప్రతిష్టకు ముస్తాబైన పాంబండ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం

## రూ.1.50 కోట్లతో అన్ని హంగులతో ఆలయ నిర్మాణం

## మరో కొండట్టుగా దినదినాభివృద్ధి చెందుతున్న ఆలయం



**ప్రజాపక్షం/చిగురుమామిడి :** కోరిన కోరికలు తీరుస్తూ భక్తుల కొంగుబంగారంగా వెలుగొందుతున్న కరీంనగర్ జిల్లా చిగురుమామిడి గ్రామ శివారులోని శ్రీ స్వయంభు పాంబండ పంచముఖ ఆంజనేయ స్వామి దివ్యక్షేత్రం ఆలయ ప్రతిష్టకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు శ్రీశ్రీశ్రీ గురూజీ ఉమేష్ స్వామిజీ తెలిపారు. ఆదివారం గురూజీ ఉమేష్ స్వామిజీ ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా చాలా అరుదైన నాగసర్ప పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ఈ నెల 23న ప్రతిష్టించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. దాదాపు రూ.1.50 కోట్ల రూపాయలతో రాతిశిలలతో అన్ని హంగులతో భక్తులు మెచ్చే విధంగా అందంగా ఆలయ నిర్మాణం గావించినట్లు పేర్కొన్నారు. 2015 వ సంవత్సరంలో చిగురుమామిడి, సుందరగిరి గ్రామాల శివారు మధ్యలో గల పాంబండపై ఈ పంచముఖ ఆంజనేయ స్వామి స్వయంభుగా వెలిసినట్లు చెప్పారు. 10 సంవత్సరాల కాలంలో లక్షలాది మంది భక్తుల నమ్మకాన్ని నిలబెడుతూ మరో కొండగట్టులా దినదిన అభివృద్ధి చెందుతుందని వివరించారు. ఈ నెల 20న ఉత్సవమూర్తుల గ్రామ ఊరేగింపు, 21న గోపూజ, పుణ్యవచనం, దీక్ష స్వీకరణ, అగ్ని ప్రతిష్ట, హోమాలు, సాయంత్రం జలదివాసం, 22న గురువారం హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఆలయం వద్ద 11 గంటలకు శ్రీ సువర్చల సహిత ఆంజనేయ స్వామి కళ్యాణ మహోత్సవం ఉంటుందని తెలిపారు. ఈ నెల 23న శుక్రవారం ఉదయం యాగశాలలో నిత్య ఆరాధనలు మహాపూర్ణాహుతి, ఆలయ ప్రతిష్టలో విగ్రహ ప్రతిష్ట, శ్రీ సీతారామచంద్ర స్వామి శాంతి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఆలయంలో మరికొన్ని దేవుళ్ల విగ్రహాలను ప్రతిష్టించేందుకు ఏర్పాటు చేశామని తెలిపారు. స్వామి వారి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ప్రతి రోజు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ప్రతి నెల ఆలయంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి షష్టిలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు. భక్తులు ధన, వస్తు రూపేనా అందజేసి ఆలయ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఈ సందర్భంగా కోరారు.

# గ్రామ అభివృద్ధికి కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు కృషి



**ప్రజాపక్షం/శంకరపట్నం :** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక కృషితో చర్యలు చేపట్టినట్లు ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి తెలి పారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ బండి సంజయ్ గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించడం సంతోషకరమన్నారు. గద్దపాక గ్రామంలో హనుమాన్ దీక్షపరుల కోరిక మేరకు హనుమాన్ దేవాలయం ఎదుట బోరుబావి నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించి పూర్తి చేయడం జరిగిందన్నారు. అంతే కాకుండా గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి లక్షలాది రూపాయల నిధులు కేటాయించడం జరిగిందన్నారు. సామాన్య కార్యకర్తలకు అందుబాటులో ఉండి ప్రజాసేవ చేయుటకు కీలక పాత్ర పోషించడం జరుగుతుందన్నారు. జంగ జైపాల్‌రెడ్డి, రమణారెడ్డి, సతీష్, సుమన్, గోపాల్, మల్లారెడ్డి, భాస్కరాచారి, హనుమాన్ దీక్షపరులున్నారు.

# సూర్య భగవానుడికి ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్ :** ఆదివారం సందర్భంగా జగిత్యాల పట్టణంలోని శ్రీ సూర్య ధన్వంతరి ఆలయంలో ప్రత్యేక పల్లకి సేవ కార్యక్రమం చేపట్టారు. ఆదివారం సూర్యభగవానుడి ప్రత్యేక దినం హిందూ సాంప్రదాయాలలో సూర్యభగవానుని (సూర్యునికి) అంకితమైన పవిత్రమైన రోజు సూర్య దేవున్ని ఆరాధించడం వల్ల ఆరోగ్యం ఆయుష్మానుభవం విజయం, ధనం, ప్రసిద్ధి లభి స్తాయని విశ్వాసం ఉంది. సూర్యుడు నవగ్రహాలలో ప్రముఖ గ్రహంగా భావించబడుతాడని ఆయనను ప్రకాశానికి ఆరోగ్యానికి విజ్ఞానానికి పితృబలానికి ప్రాతినిధ్యంగా పరిగణిస్తారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ చైర్మన్ డాక్టర్ వడ్లగట్ల రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రటరి వోడ్నాల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు నాయిని విద్యాసాగర్‌రావు, ప్రధాన కార్యదర్శి వడ్లగట్ల శంకర్, ధర్మకర్తల భారతాల సాగర్, దేవదాస్, రాజేష్ అర్చకులు చిలకముక్కు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 22న ఫ్యాషన్ ఫెస్ట్

**ప్రజాపక్షం/జగిత్యాలప్రతినిధి:** అంజలీ మీడియా గ్రూప్ ఆధ్వర్యంలో జూన్ 22న ఫ్యాషన్ ఫెస్ట్ నిర్వ హిస్తున్నట్లు అంజలి మీడియా గ్రూప్ చైర్మన్ కామిశెట్టి రాజు పటేల్, ప్రోగ్రాం హెడ్ నాగ జ్యోతి, ప్రియా ఒకరావు తెలిపారు. ఈ ఫ్యాషన్ ఫెస్ట్‌లో భాగంగా బ్రెడల్ మెకప్, మెహెంది కంపిటీషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి స్పెషల్ జ్యూరీగా జగిత్యాల పట్టణానికి చెందిన మిస్టర్ తెలంగాణ సయ్యద్ షహెవర్ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# శ్రీ రాజరాజేశ్వరస్వామిని దర్శించుకున్న శ్రీశ్రీ మహానాథ్ మహేంద్ర దాస్‌జీ



**ప్రజాపక్షం/వేములవాడ:** అయోధ్యలోని లవ కుశ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ అధ్యక్షులు శ్రీశ్రీ మహానాథ్ మహేంద్ర దాస్ జీ ఆదివారం ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో కలసి శ్రీరాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ అర్చకులు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారికి ఇష్టమైన కోడె మొక్కులు చెల్లించుకున్న అనంతరం అర్చకులు తీర్థప్రసాదాలనుఅందజేశారు. ఏఈఓ జి.అశోక్‌కుమార్ ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మఆలయ ఇన్‌స్పెక్టర్ రాజేందర్, గిరిబాబు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# హిందూ ఏక్తాయాత్రను విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/గంగాధర :** బిజెపి గంగాధర మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్ అధ్యక్షతన మండల కేంద్రంలోని మధురానగర్ రామాలయంలో హిందూ ఏక్తా యాత్ర సన్నాహక సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిధిగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి హాజరై మాట్లాడారు. మే 22న జరిగే హిందూ ఏక్తాయాత్రను విజయవంతం చేసేలా పటిష్ట ప్రణాళికను రూపొందించుకుని పెద్ద ఎత్తున మండలంలో వివిధ గ్రామాల ప్రజలు, యువకులు స్వచ్ఛందంగా తరలివచ్చేలా త్వరితగతిన ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు తూం నారాయణ, బిజెవైఎం జిల్లా జనరల్ సెక్రటరీ శశిధర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు బొమ్మకంటి రాజిరెడ్డి, ఎట్టపు కనకయ్య, మండల ప్రధాన కార్యదర్శి రేండ్ల శ్రీనివాస్, నరసింహారెడ్డి, పెంచాల రాములు, కవ్వంపెల్లి నరేందర్, ఆకుల మనోహర్, సర్వ్ శ్రీనివాస్, చిందం ఆంజనేయులు, తాళ్ల రాజశేఖర్, తూం కరుణాకర్, పరశురాములు, మహేష్, శంకర్, మల్లేశం, సతీష్ బాలు, అనిల్, గుండా అఖిల్ తదితరులున్నారు.

# సమ్మర్ క్యాంపు క్రికెట్‌లో విజేత కొడిమ్యాల జట్టు



**ప్రజాపక్షం/గంగాధర :** గంగాధర మండల కేంద్రంలో క్రికెట్ అసోసియేషన్ గంగాధర ఆద్వర్యంలో జరుగుతున్న సమ్మర్ క్యాంపులో భాగంగా ఆదివారం గంగాధర వర్సెస్ కొడిమ్యాల అండర్ 15 విభాగంలో లెదర్ బాల్ క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. మొదట టాస్ గెలిచి కొడిమ్యాల జట్టు బౌలింగ్ ఎంచుకోగా బ్యాటింగ్ చేసిన గంగాధర జూనియర్ జట్టు 15 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 113 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన కొడిమ్యాల జట్టు 11.3 ఓవర్లలో 115 పరుగులు చేసి గెలుపొందారు. ఈ మ్యాచ్‌కు పులిచర్ల శశికిరణ్ ప్రైజ్‌లు స్పాన్సర్ చేశారు. గెలు పొందిన కొడిమ్యాల జట్టుకు గంగాధర మాజీ సర్పంచ్ వైద రామానుజం, సింగిల్ విండో డైరెక్టర్ జారతి సత్తయ్య, యువ నాయకులు తాగూర్‌లు బహుమతులు ప్రదానం చేశారు. కోచ్ గంట విజయ్, కట్ల శ్రీనివాస్, ఉపేందర్, రామకృష్ణ, లవకుమార్, క్రీడాకారులున్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న చల్మెడ



**ప్రజాపక్షం/చందుర్తి :** వేములవాడ నియోజక వర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంఛార్జీ చల్మెడ లక్ష్మీ నరసింహారావు ఆదివారం మండలంలో పలు శుభకార్యాల్లో పాల్గొన్నారు. మండల కేంద్రంలోని పెరిక కల్యాణమండపంలో జరిగిన చిత్రం తిరుపతి రచనల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే రామన్నపేటలో బూర్ల మల్లేశం లావణ్యల కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొని దంపతులను ఆశీర్వదించారు. మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ తులఉమ, మ్యాకల ఎల్లయ్య, ఏనుగు తిరుపతి రెడ్డి,పొన్నాల శ్రీనివాస రావు,తిప్పని శ్రీనివాస్,చిలుక పెంటయ్య,ఈర్లపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు భరోసా

(మొదటిపేజీ తరువాయి)

విధానంతో,రైతులు ఎరువులు తీసుకునే సమయంలో వారి వివరాలు ఈపాస్ మిషన్‌లో ఖచ్చితంగా నమోదు చేయబడతాయి.ఎరువుల నమోదు ఇకపై తప్పనిసరి జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు ఈ విషయంపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.జిల్లాలోని ప్రతి రైతు వారు తీసుకునే ఎరువుల వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలి.అంతేకాకుండా,జిల్లాలో ఎంత మంది రైతులు ఉన్నారు,ఒక్కోరైతుకు ఎంత భూమి ఉంది,అందులో తరి,చెలక భూమి ఎంతెంత ఉంది,ఏ పంటకు ఏ మోతాదులో ఎరువులు వాడుతున్నారు.అనే పూర్తి సమాచారాన్ని నమోదు చేయాల్సి ఉంటుంది.ఈ ప్రక్రియ ద్వారా,సబ్సిడీ ఎరువుల దుర్వినియోగానికి పూర్తిగా అడ్డుకట్ట వేయవచ్చు.నూతన సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించబడిన ఎల్1 స్కానర్ పీవోఎస్ ఆండ్రాయిడ్ స్మార్ట్ డివైజ్‌లు ఎటువంటి సిగ్నల్ సమస్యలు లేకుండా పనిచేస్తాయి.ఫర్టిలైజర్ డీలర్లు ఎరువులు విక్రయించే సమయంలో సిగ్నల్ అందడం లేదనే సమస్య ఇక ఉండదు.ప్రతి రైతుకు వారి భూమి,పంట అవసరాలకు అనుగుణంగా ఎంత మోతాదులో ఎరువులు అవసరమో అంతే స్థాయిలో విక్రయించాలి.రైతుల వివరాలు నమోదు చేయకుండా ఎటువంటి డీలర్లు లేదా వ్యాపారులు ఎరువులు అమ్మకూడదని అధికారులు తేల్చి చెప్పారు.అంతేకాకుండా,ఎరువుల నిల్వలు,అమ్మకాల,వివరాలను ఎప్పటికప్పుడు ఈపాస్ మిషన్ లో నమోదు చేయడం తప్పనిసరి.

పీవోఎస్ ఆండ్రాయిడ్ డివైజ్ తో రైతులకు నిజమైన లబ్ధి..జిల్లా వ్యవసాయాధికారి అంజి కుమార్ మాట్లాడుతూ ఎల్1 స్కానర్ పీవోఎస్ ఆండ్రాయిడ్ స్మార్ట్ డివైజ్‌లు,ఈపాస్ మిషన్ల ద్వారా రైతుల యొక్క కచ్చితమైన వివరాలను నమోదు చేయవచ్చు.దీనివల్ల సిగ్నల్ సమస్య ఉండదు.ఎరువులు దుర్వినియోగం కావడానికి ఎటువంటి అవకాశం ఉండదు.ఫర్టిలైజర్ డీలర్లు తప్పనిసరిగా మిషన్‌లో రైతుల వివరాలు నమోదు చేసిన తర్వాతే ఎరువులు అమ్మాలి.ఒకే రైతు ఎక్కువ మొత్తంలో ఎరువులు తీసుకెళ్లడానికి వీలు లేదు.డీలర్లు కూడా బాధ్యతగా వ్యవహరించి,అధికారుల సూచనల మేరకు రైతులకు వారి పొలాలకు అవసరమైన మేరకే ఎరువులు అందించాలి అని తెలిపారు.మొత్తానికి,కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యల ద్వారా రైతులకు నిజమైన లబ్ధి చేకూరనుంది.ఎరువుల దుర్వినియోగం నిరోధించబడి,సబ్సిడి పథకం యొక్క అసలు లక్ష్యం నెరవేరుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు

# ‘ఆపరేషన్ సిందూర్’ దేశానికి గౌరవాన్ని తెచ్చింది

## బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి



**ప్రజాపక్షం/నిజామాబాద్‌ప్రతినిధి:**బిజెపి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.దేశ భద్రతకు అంకితమైన మన భారత సైన్యం నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావటం పట్ల గర్వంగా గౌరవంగా భావిస్తున్నానన్నారు. పిఎం మోదీ శక్తివంతమైన నాయకత్వంలో భారత్ తమ ప్రజల రక్షణ కోసం ఎటువంటి అపాయాన్ని కూడా భరించదని అవసరమైతే సమర్థవంతంగా ప్రతిస్పందించగలదని మరోసారి ప్రపంచానికి చాటి చెప్పిందన్నారు. ఈ విజయానికి కారకులైన ప్రతి జవాన్‌కు వారి కుటుంబాలకు ఇందూరు ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.బిజెపిపార్టీగా మేము దేశ భద్రతను అత్యున్నత ప్రాధాన్యతగా తీసుకుంటామని దేశ శత్రువులకు గట్టి బుద్ధి చెప్పిన ఆపరేషన్ సిందూర్ విజయవంతంగా పూర్తి కావటం దేశానికి గర్వకారణమన్నారు. ఈ నేపథ్యంలో జాతీయ గౌరవాన్ని స్మరించుకునేలా సోమవారం 19 ఇందూర్ పట్టణంలో సిటిజన్స్ ఫర్ నేషన్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న తిరంగా యాత్రకు బిజెపిసంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. దేశ సైన్యం చరిత్రలో మరో గర్వకారణమైన ఘట్టంగా నిలిచిన ఆపరేషన్ సిందూర దేశానికి గౌరవాన్ని తెచ్చిందని ఈ విజయం వెనుక ఉన్న సైనికుల ధైర్యం దేశభక్తి పట్ల ప్రతి పౌరుడిలో గౌరవం కలగాల్సిన అవసరముందన్నారు. మన యువతలో జాతీయతను ప్రేరేపించాలనే సంకల్పంతో ఈ తిరంగా యాత్రను బిజెపిసంపూర్ణంగా సమర్తిస్తుందన్నారు. ‘పహల్గాం ఘటనలో ఉగ్రవాదులు భారతీయులపై చేసిన దారుణ హత్యలు దేశం మరిచిపోదన్నారు. ఈ యాత్రలో జిల్లావ్యాప్తంగా బిజెపి నేతలు, బిజెవైయం కార్యకర్తలు మహిళా మోర్చ సభ్యులు విద్యార్థి సంఘాలు, వివిధ సామాజిక సంఘాలు జవాన్ల కుటుంబ సభ్యులు, మాజీ సైనికులు, విద్యార్థి సంఘాలు, వివిధ సామాజిక సంఘాలు, జవాన్ల కుటుంబ సభ్యులు, మాజీ సైనికులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తూ ప్రతి భారతీయుడు ఈ యాత్రలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపిజిల్లా ప్రధాన కార్యదర్శి పోతనకర్ లక్ష్మీ నారాయణ, రూరల్ కన్వీనర పద్మారెడ్డి, కార్పోరేటర్ ప్రమోద్, మస్టార్ శంకర్, ఇప్పకాయల సుమిత్ర కిషోర్, ఓంసింగ్, అంబదాస్‌రావు, మల్లేష్‌గుప్తా, ఆమంద్, విజయ్‌కృష్ణ, భూపతి, కస్తూరి కృష్ణ, కిషన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

**ప్రజాపక్షం/ఎడపల్లి:**తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి భూమి పూజ చేసి నిర్మాణాలను ప్రారంభించనున్నారు. ఈ మేరకు నేడు ఎడపల్లి మండల కేంద్రంతో పాటు నెహ్రూ నగర్, అంబం గ్రామాలలో పేద ప్రజలు నిర్మించుకోనున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి భూమి పూజ చేసి నిర్మించనున్నట్లు ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పులి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## వయోవృద్ధులకు రక్షణ చట్టాలపై అవగాహన కార్యక్రమం

**ప్రజాపక్షం/ఎడపల్లి:**సీనియర్ సిటిజన్స్ ఫోరం, బోధన్ డివిజన్ ఆధ్వర్యంలో నేడు వయోవృద్ధులకు సంబంధించిన తల్లిదండ్రులు, వయోవృద్ధుల రక్షణ, పోషణ చట్టం 2007పై అలాగే సైబర్ మోసాలు, నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ ఫోరం సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఎడపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నేడు ఉదయం 10:30 గంటలకు అవగాహన సదస్సును నిర్వహించనున్నామని, దీనికి హెల్ప్ ఏజ్ ఇండియా హైదరాబాద్ సంస్థ కో ఆర్డినేటర్ శ్యామ్, టెస్కాన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ విశ్వనాథ్, బోధన్ డివిజన్ అధ్యక్షులు మురహరి తదితరులు పాల్గొని వయోవృద్ధులకు అవగాహన కల్పించనున్నారని అన్నారు. దీనికి ఎడపల్లి, రెంజల్ మండలంలోని 60సంవత్సరాలు దాటిన వయోవృద్ధులందరూ హాజరు కావాలని కోరారు.

## 22న కరీంనగర్‌లో ‘హిందూ ఏక్తాయాత్ర’




**ప్రజాపక్షం/వీర్నపల్లి:**మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యలయంలో ఆదివారం రోజున మండల అధ్యక్షులు మాలోత్ లక్పతి నాయక్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ నెల 22 న కరీంనగర్‌లో జరగబోయే “ హిందూఏక్తాయాత్ర”లో మండలం నుండి కార్యకర్తలు భారీ ఎత్తున తరలి రావాలని మండల ఇంచార్జ్ గూడూరి భాస్కర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పిట్ల నాగరాజు, ఉపాధ్యాక్షులు లాకావత్ రాజు, మండల మాజీ ఎస్‌మోర్చ అధ్యక్షులు మాలోత్ ప్రకాష్, బానోతు శ్రీనివాస్, కంచర్ల రవి, నక్క సత్యం, భూక్య గజన్, అజ్మీర తిరుపతి, బానోత్ పెద్దరాజు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల నేతలు కొనుగోలు కేంద్రం సందర్శన

### ధాన్యం కొనుగోలులో జాప్యమెందుకు..?



**ప్రజాపక్షం/మామడ:**మామడ మండలంలోని కొరటికల్ గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రన్ని బిజెపి మండల నాయకులు సందర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం సేకరణకు కుంటి సాకులు చెబుతూ ఎందుకు రైతులను ఇబ్బందులు పెడుతున్నారని,ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగానే కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు.అకాల వర్షాలు,తీవ్రమైన ఎండలు,మరో వైపు గాలి వానలు వస్తుండడంతో నానా అవస్థలు పడుతూన్నారు.తేమశాతం పెరగడం,తగ్గడం జరుగుతుందన్నారు.వెంటనే కొనుగోలు చేయకపోతే రైతులతో కలిసి మహా ధర్నా చేయడం జరుగుతుంది అని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు బాపు రెడ్డి,నర్సారెడ్డి,గోవర్ధన్ రెడ్డి,విష్ణు, భీం రెడ్డి,రవీందర్ రెడ్డి,నాగరాజు, తదితరులు పాల్గొన్నా రు.

## ఘనంగా సిఎ రాజశేఖర్ జన్మదిన వేడుకలు




**ప్రజాపక్షం/ఆర్మూర్:**తన తండ్రి కోరిక మేర కు ఈఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద బడు గు బల హీన వర్గాలకు అండగా ఉంటాననిఆర్ ఫౌండేషన్ ఛైర్మన్, చార్టెడ్ అకౌంటెంట్ ఈరవత్రి రాజశేఖర్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని ప్రెస్‌క్లబ్ భవనంలో ఆదివారం నవనాథపురం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు మంచిర్యాల నరేందర్ ఆధ్వర్యంలో ఈరవత్రి రాజశేఖర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజం మనకు ఇచ్చిన దాంట్లో కొంత పొందే అర్హత ఉంటుందన్నారు. సంపాదించిన డబ్బులో కొంతమేర బడుగు బలహీన వర్గాలకు వీలైనంత సేవ చేస్తానన్నారు. తమ ఫౌండేషన్ ద్వారా తండ్రి రాందాస్ కోరిక మేరకు విద్య, వైద్యంలో ఇబ్బందులు పడుతున్న పేదలకు సహాయ సహకారాలు అందిస్తున్నట్టు తెలిపారు. అనేకమంది దేవుడు ఎంతో ఇచ్చిన ఇబ్బందుల్లో ఉన్న వారిని పట్టించుకోరన్నారు. తాను అలాంటి వాళ్ళ మాదిరిగా మిగిలిపోకుండా తన కున్న పరిధిలో ఇబ్బందులు పడుతున్న వారికి సహాయం చేస్తున్నట్టు వివరించారు. ఫౌండేషన్ ఛైర్మన్ రాజశేఖర్ జన్మదినంద సందర్భంగా కేక్‌కట్ చేసి జర్నలిస్టుమిత్రులకు పంచిపెట్టారు. జర్నలిస్టులు, ఫౌండేషన్ సభ్యులతో ఉల్లాసంగా గడిపారు. కార్యక్రమంలో నవనాథపురం ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షుడు వినోద్, కోశాధికారి, సంయుక్త కార్యదర్శి దినేష్, భవన కమిటి తాత్కాలిక ఇన్‌చార్జి పోహార్ కిరణ్, మాజీ గౌరవ అద్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న ఎస్ఐ..



**ప్రజాపక్షం/నేరడిగొండ** :నేరడిగొండ మండలంలోని జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొట్టిన సంఘటనలో అటు నుంచి విధులు నిర్వహించుకుని పోలీస్ స్టేషన్ కి వస్తున్నా ఎస్సై శ్రీకాంత్,రోడ్డుపై పడి ఉండడాన్ని చూసి ఆయనను వడూరు గ్రామానికి చెందిన మోహన్ గ తెలుసుకొని అందుబాటులో ఏ వాహనం లేకపోతే క్షతగాత్రున్ని తన సొంత వాహనాన్ని ఇచ్చి మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రికి పంపడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సై చాటిన మానవత్వానికి పలువురు అభినందనలు తెలిపారు.ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# గుట్టు చప్పుడు కాకుండా హాస్పిటళ్లలో నకిలీ వైద్యులు

### ప్రమాదపు అంచున ప్రజారోగ్యం..

### బయటపడుతున్న ఆస్పత్రుల నకిలీ లీలలు




**ప్రజాపక్షం/ఎడపల్లి:**దేశ వ్యాప్తంగా హాస్పిటళ్లలో నకిలీ వైద్యులు చొరబడి ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న సంఘటనలు కలకలం రేపుతున్నాయి. గత ఆరు నెలల క్రితం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా తెలంగాణ వైద్య మండలి బృందం క్లినిక్‌లపై తనిఖీలు చేపట్టారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని 30సెంటర్లలో తనిఖీలు నిర్వహించి 15మంది నకిలీ వైద్యులను గుర్తించారు. నకిలీ డిగ్రీ, డీబీఎంఎస్ ల పేరుతో క్లినిక్‌ల నిర్వహణ చేపట్టినట్లు గుర్తించారు. నకిలీ వైద్యులపై కేసు నమోదు చేశారు. తాజాగా నిజామాబాద్ లో ఇద్దరు నకిలీ వైద్యుల అరెస్టుతో ఈ విషయం మరోసారి తెరపైకి వచ్చింది. సరైన వైద్య విద్యార్హతలు లేకుండానే కొందరు వ్యక్తులు వైద్య వృత్తిని చేపట్టి రోగుల ప్రాణాలతో ఆడుకుంటున్నారు. నిజామాబాద్‌లో వెలుగు చూసిన ఘటనలో దొడ్డి ముంగటి సతీష్ అనే వ్యక్తి అప్తమాలజిస్ట్ కాకపోయిన లయన్స్ ఆస్పత్రిలో కంటి వైద్యం అందిస్తూ పట్టుబడ్డారు. మరోక ఘటనలో మహ్మద్ సందాని అనే వ్యక్తి ఎలాంటి అనుమతులు, సరైన విద్యార్హతలు లేకుండానే ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నిర్వహిస్తూ నకిలీ వైద్యుడిగా తేలాడు. ఈ ఇద్దరి అరెస్టుతో హాస్పిటళ్లలో భద్రతా లోపాలు, తనిఖీల వ్యవస్థపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇలాంటి నకిలీ వైద్యులు కేవలం గ్రామాలకే పరిమితం కాదని, నగరాల్లోని ఆస్పత్రుల్లోనూ ఉండవచ్చని పలువురు హెచ్చరిస్తున్నారు. తక్కువ ఖర్చుతో వైద్యం అందిస్తామనే ఆకర్షణీయమైన ప్రకటనలతో ప్రజలను మభ్యపెడుతూ, వారి ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టేస్తున్నారు. సరైన జ్ఞానం, అనుభవం లేకపోవడంతో రోగులకు తప్పుడు చికిత్స అందించే ప్రమాదం ఉంది. ఇది వారి ఆరోగ్యం మరింత క్షీణించడానికి లేదా ప్రాణాలు కోల్పోవడానికి కూడా దారి తీయవచ్చు. వైద్య రంగంలో నకిలీల చొరబాటును అరికట్టడానికి కఠినమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, ఆస్పత్రుల్లో సిబ్బంది నియామక ప్రక్రియను మరింత పటిష్టం చేయాలని పలువురు పేర్కొంటున్నారు. వైద్యుల విద్యార్హతలు, ధ్రువ పత్రాలను క్షుణంగా పరిశీలించాల్సిన అవసరం ఏంతైనా ఉందని, అంతేగాకుండా, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండలంటున్నారు. వైద్యం కోసం వెళ్లినప్పుడు వైద్యుని గుర్తింపు కార్డు, విద్యార్హతల గురించి తెలుసుకోవడం మంచిది. అనుమానస్పదంగా అనిపిస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని జిల్లా వైద్యాధికారులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం తరపున వైద్యారోగ్య శాఖ నిరంతర తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఏంతైనా ఉంది. నకిలీ వైద్యులుగా తేలిన వారిపై కఠినమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా, ప్రజల ఆరోగ్యం, ప్రాణాలతో ఆడుకునే వారిపై ఉక్కుపాదం మోపాల్సిన సమయం ఆసన్నమైంది. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో మరిన్ని ప్రమాదకరమైన పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉంది.

## గోమాతను రక్షించండి.. భవిష్యత్తును కాపాడుకోండి

**ప్రజాపక్షం/జన్నారం:**గోవుల సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం కామధేనువు గో సంరక్షణ గోశాల నిర్వాహకులు అగస్త్య మహారాజ్ పిలుపునిచ్చారు. గోవులను కాపాడాలనే సంకల్పంతో ఆయన చేపట్టిన సైకిల్ యాత్ర ఆదివారం జన్నారం మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన గో సంరక్షణ యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. గోవులను కాపాడుకుంటేనే అందరికీ మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన నొక్కి చెప్పారు. గో సంరక్షణ కోసం తాను కేదార్‌నాథ్ వరకు సైకిల్ యాత్ర చేస్తున్నట్లు తెలిపారు. జన్నారం చేరుకున్న అగస్త్య మహారాజ్‌కు బిజెపి జిల్లా నాయకులు గోలి చందు, స్థానికులు రామకృష్ణ తదితరులు ఘనంగా స్వాగతం పలికి మహారాజ్‌కు పండ్లు, ఫలహారాలు అందజేసి తమ మద్దతుతెలిపారు.పలువురుస్థానికులు పాల్గొన్నా రు.

## గుండెపోటులో మత్స్య సహకార సోసైటీ అధ్యక్షుడు సత్తన్న మృతి..

**ప్రజాపక్షం/కడం:**మండల కేంద్రంలో గంగపుత్ర కాలనీకి చెందిన కడెం మత్స్య సహకార సొసైటీ అధ్యక్షుడు గడప సత్యనారాయణ (59) గుండెపోటుతో మృతి చెందాడు శనివారం రాత్రి ఆయనకు ఆకస్మికంగా గుండెపోటు రవడం గమనించిన అతని కుటుంబ సభ్యులు వెంటనే వైద్య చికిత్స నిమిత్తం ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి తరలిస్తుండగ మృతి చెందాడు.మృతుడికి భార్య ఒక కుమారుడు ఇద్దరు కుమార్తైలు కలరు అందరితో కలిసిమెలిసి ఉంటూ అందరి మన్ననలు పొందుతూ ఆకస్మికంగా గుండెపోటుతో గడప సత్యనారాయణ మృతి చెందడంతో అతని కుటుంబ సభ్యులు బంధుమిత్రులు మత్స్యకారులు కడం పెద్దూర్ ప్రజలు విషాదంలో మునిగిపోయారు. పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు మత్స్య సహకార సంఘం నాయకులు సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించి తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## చేయూతనందించిన స్నేహితులు..



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:**నిర్మల్ రూరల్ మండలంలోని భాగ్యనగర్‌కు చెందిన అల్లం రాము గతకొంతకాలంగా అనారోగ్య సమస్యతో సతమతమవడంతో స్నేహితులు చేయూత నందించారు.జెడ్‌పిహెచ్‌ఎస్ రత్నాపూర్ కాండ్లిలో తనతో పాటు పదవ తరగతి చదువుతున్న తోటి విద్యార్థులంతా కలిసి కొన్ని రోజుల క్రితం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేసుకుని అందరూ సంతోషంగా గడిపారు.కాగా తమతోటి స్నేహితుడు రాము క్యాన్సర్‌తో బాధపడుతున్నాడని తెలుసుకున్నారు. తమ వంతుగా ఏదైనా సాయం చేయాలనుకున్న పూర్వ విద్యార్థులంతా కలిసి 15,500 రూపాయలు అందించారు.తన ఆరోగ్య పరిస్తితిని అడిగి తెలుసుకున్నారు.తోటి విద్యార్థి తమతో పాటు లేదని,అనారోగ్యంతో సతమతమవుతున్నాడని తెలుసుకుని సహాయం చేయడం అభినందనీయంఅని ఉపాధ్యాయులు కొనియాడారు.

## రోడ్డు ప్రమాదాలకు బ్రేక్.. బ్లాక్ స్పాట్లపై పోలీసుల నిఘా



**ప్రజాపక్షం/తాండూర్:**తాండూర్ సిఐ కుమారస్వామి పర్యవేక్షణలో తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రమాదకరమైన బ్లాక్ స్పాట్లపై పోలీసులు దృష్టి సారించారు. శనివారం రాత్రి తాండూర్ ఎస్ఐ కిరణ్ కుమార్ స్వయంగా ఈ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కిరణ్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే నేషనల్ హైవే అథారిటీ అధికారులు అజయ్, సునీల్‌తో కలిసి బోయపల్లి నుండి రేపల్లెవాడ వరకు ఉన్న బ్లాక్ స్పాట్లను పరిశీలించారు. జాతీయ రహదారిపై ప్రమాదాలు తగ్గించేందుకు, వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం, సూచిక బోర్డులు పెట్టడం, రోడ్డు మధ్యలో లైటింగ్ వ్యవస్థను మెరుగుపరచడం వంటి చర్యల గురించి హైవే అధికారులకు తెలియజేశామని చెప్పారు. సంబంధిత హైవే అధికారులు సానుకూలంగా స్పందించి, వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని ఎస్ఐ తెలిపారు. అంతే కాకుండా, జాతీయ రహదారి సమీపంలోని గ్రామస్తులు రోడ్డును నిర్దేశిత ప్రదేశాల్లో మాత్రమే దాటాలని, రైతులు తమ పశువులను రోడ్లపైకి వదలడం ద్వారా ప్రమాదాలకు కారణం కావొద్దని ఎస్ఐ సూచించారు. ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలు, సూచనలు తప్పకుండా పాటించాలని, తద్వారా ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## నరకం చూపిస్తున్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు



**ప్రజాపక్షం/మంచిర్యాల:** విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే మంచిర్యాల జిల్లాలోని ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు తమ ఉపాధ్యాయులు, అధ్యాపకులకు నరకం చూపిస్తున్నారని, అడ్మిషన్ల పేరుతో వారిని తీవ్రంగా వేధిస్తున్నారని పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడుడి.శ్రీకాంత్ తీవ్రంగా ఖండించారు. మండుటెండలో ఇంటింటికీ తిరిగి విద్యార్థులను చేర్పించాలని ఒత్తిడి చేస్తున్నారని, లేదంటే జీతం ఇవ్వమని బెదిరిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగాలు లేక డిగ్రీ, పిజి, బి.ఇడి వంటి ఉన్నత విద్యను అభ్యసించిన ఎంతో మంది ఉపాధ్యాయులు ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలల్లో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారని, అలాంటి వారిని 2025–26 విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే అడ్మిషన్ల టార్గెట్లు పెట్టి వేధించడం దారుణమని అన్నారు. ఇంత జరుగుతున్నా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని విద్యాశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారని, ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి, ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని, అడ్మిషన్ల పేరుతో ఉపాధ్యాయులను వేధిస్తున్న విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## రాజకీయ పరిజ్ఞానం లేకుండా ఎమ్మెల్యేను విమర్శిస్తే ఊరుకోం..

### బిఆర్ఎస్ నాయకునిపై మండిపడ్డ బిజెపి నాయకులు..



**ప్రజాపక్షం/భైంసా:**నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ పై అర్థం పర్థం లేని ఆరోపణలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని మాజీ వైస్ ఎంపిపి సీనియర్ నాయకులు సోలంకి భీమ్ రావ్,బిజెపి పట్టణ అధ్యక్షుడు రావుల రాము,మండల అధ్యక్షురాలు సిరం సుష్మరెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు ఎనపోతుల మల్లేష్,నాయకులు పండిత్ రావు,రావుల పోశెట్టి,సాహెబ్‌రావ్,సట్ల సాయినాథ్ అన్నారు.ఆదివారం భైంసా పట్టణంలోని ఎస్.ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.ఎమ్మెల్యే పై బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ కిరణ్ కొమ్రే వార్ చేస్తున్న విమర్శలను చూస్తుంటే రాజకీయంగా ఆయనకు అవగాహన లేదనిపిస్తుందన్నారు.వారానికోసారి నెలకోసారి టూరిస్ట్ లాగా వచ్చి వ్యక్తిగత విమర్శలు చేస్తా ఉంటే ఊరుకునే ప్రసక్తి లేదన్నారు.రోజుకు 18 గంటలు పని చేస్తున్న నాయకుని విమర్శిచడం సరికదన్నారు.10 సంవత్సరాల పాలనలో నియోజకవర్గంలో ఎన్నో సమస్యలు పెండింగ్లో ఉన్నాయని,సాగునీటి రంగంపై,రైతాంగ సమస్యలపై ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అసెంబ్లీలో మాట్లాడింది మీకు కనిపించలేదా అని ప్రశ్నించారు.మాపై ఒక వేళ చూస్తే మీకు ఐదు వేళ్ళతో సమాధానం చెబుతామన్నారు.బిజెపి కాంగ్రెస్ ఒకటేనని మాట్లాడడం సరికాదని ఇకనైనా తీరు మార్చుకోవాలన్నారు. సమావేశంలో నాయకులు సత్యనారాయణ రెడ్డి,బాలాజీ పటేల్,నాగన్న,గంగాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌డిఎఫ్ నిధులతో ఎల్లమ్మ మందిర నిర్మాణ పనులు



**ప్రజాపక్షం/బోధన్:**బోధన్ మండలం ఊటపల్లి గ్రామంలోని వడ్డెర కాలనీలో ఎల్లమ్మ మందిరం నిర్మాణానికి ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి ఎస్‌డిఎఫ్ నిధులు రెండు లక్షల రూపాయాలు మంజూరు చేసినట్లు కాంగ్రెస్ నాయకులు టప్ప సాయిలు, చామకూర సాయిరెడ్డి, వడ్డెర సంఘం నాయకులు తెలిపారు. నిధులు మంజూరు కావడంతో గ్రామంలో ఎల్లమ్మ గుడి నిర్మాణం ఎన్నో ఏళ్ల కల నెరవేరి పూర్తి నిర్మాణ పనులు ప్రారంభమైనట్లు వారు తెలిపారు. మందిర నిర్మాణం పూర్తి దశకు చేరుకోవడంతో గ్రామ కాంగ్రెస్ నాయకులు, వడ్డెర సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం నిధులు మంజూరు చేసినందుకు గ్రామ కాంగ్రెస్ నాయకులు, వడ్డెర సంఘం నాయకులు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి, పిసిపి డెలిగేట్ గంగా శంకర్‌కు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేశ్వర రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, ఏరాజ్‌పల్లి సంజీవ్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్త్ సహాయక కేంద్రం ఏర్పాటు

**ప్రజాపక్షం/కాగజ్‌నగర్:**కాగజ్‌నగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలు పొందాలనుకుంటున్న విద్యార్థుల కోసం జిల్లా స్థాయి దోస్త్ సహాయక కేంద్రాన్ని (హెల్ప్‌లైన్ సెంటర్) ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె. శ్రీదేవి తెలిపారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులకు డిగ్రీ ప్రవేశాలకు సంబంధించి ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే, కళాశాలలోని సహాయక కేంద్ర సిబ్బందిని సంప్రదించి వాటిని పరిష్కరించుకోవచ్చని సూచించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాల కోసం విద్యార్థులు 7013607011, 9440194179 నెంబర్లను సంప్రదించవచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు.

## పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి



**ప్రజాపక్షం/మందమర్రి:**మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని విద్యానగర్ శివారులో పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారంతో మందమర్రి పోలీసులు ఒక్కసారిగా దాడి చేశారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులలో నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకోగా, ముగ్గురు వ్యక్తులు అక్కడి నుండి తప్పించుకున్నారు. పట్టుబడిన నలుగురు వ్యక్తుల నుండి పోలీసులు రూ.15,150 నగదు, 04 మొబైల్ ఫోన్లు, 04 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అక్రమ, అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పటిష్టం చేశామని, పక్కా సమాచారంతో ఇలాంటి దాడులు కొనసాగిస్తామని ఎస్ఐ స్పష్టం చేశారు. ఈ ఆపరేషన్‌లో మందమర్రి ఎఎస్ఐ మిలింద్ కుమార్, కానిస్టేబుళ్లు గోపాల్, రాకేష్, విశ్వనాథ్, కృష్ణ, హోం గార్డ్ రవి పాల్గొన్నారు.

## అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

**ప్రజాపక్షం/కడం :**అర్హులైన పేద మధ్య తరగతి,బడుగు బలహీన వర్గాలకు ఇందిర ఇండ్లను మంజూరు చేయాలని ఎన్టీఆర్ అభిమాన సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు కొండాజీ సాయి ప్రసాద్ ప్రభుత్వానికి కోరారు.ఆదివారం రోజున మండల కేంద్రమైన కడంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేదలకు 5లక్షల రూపాయలు ఇండ్లుఇవ్వడానికి ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశపెట్టడం హర్షించదగ్గ విషయం అన్నారు. ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లను గ్రామాలలో అర్హులైన పేదలకు గుర్తించి వారికి ఇల్లు మంజూరు చేస్తే పేదలకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు ఎట్టి పరిస్థితుల్లోనైనాఅర్హతలేనివారికిపై ఇండ్లను మంజురు చేయవద్దని ఆయన అధికారులకు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ జిల్లా నేత సతీష్ రెడ్డి జన్మదిన వేడుకలు..



**ప్రజాపక్షం/కడెం:**కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొద్దుటూరి సతీష్ రెడ్డి జన్మదినం వేడుకలను కాంగ్రెస్ పార్టీ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బరుపటి రమేష్ వర్మ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా హాజరైన ఖానాపూర్ఎఎంసి చైర్మన్ పడిగెల భూషణ్ తో కలిసి కడెం మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి రోగులకు పండ్లను పంపిచేశారు.ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ఎఎంసి డైరెక్టర్ డి.యాదగిరి కడెం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వాజిద్ ఖాన్ మైనారిటీ మండల అధ్యక్షుడు, సీనియర్ నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ధూల్మిట్ట విద్యార్థులు

**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** ఈ నెల 19 నుండి 21 వరకు ఉమ్మడి మెదక్ జిల్లా తూప్రాన్‌లో జరిగే 11వ జూనియర్ అంతర్ జిల్లా సాఫ్ట్‌బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు సిద్దిపేట జిల్లా బాలుర జట్టుగా ధూల్మిట్ట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి 7గురు విద్యార్థులు కొండూరి కొండూరి శ్రీరామ్ సాత్విక్, సందీప, వశికర్, విఘ్నేష్, రిత్విక్, కార్తీక్‌లు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుముల కర్ణాకర్‌రెడ్డి తెలిపారు. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ వెగ్గలం సతీష్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను మరియు ఫిజికల్ డైరెక్టర్ వెగ్గలం సతీష్ కుమార్‌ను, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు. చదువుతో పాటుగా ఆటల్లో జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రతిభను కనబరుస్తున్నా పాఠశాల విద్యార్థులను, ప్రోత్సహించి ఉత్తమమైన శిక్షణలతో ముందకు తీసుకపోతున్న ఫిజికల్ డైరెక్టర్ వెగ్గలం సతీష్‌కుమార్‌ను, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుముల కర్ణాకర్‌రెడ్డిలను తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో "హనుమాన్ శోభయాత్ర"



**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** ధూల్మిట్ట మండలం జాలపల్లి గ్రామంలో ఆదివారం హనుమాన్ మాలధారణ స్వాములు భక్తి శ్రద్ధలతో నిర్వమించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేత, జనగామ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చెట్కూరి కమలాకర్ యాదవ్, గ్రామ తాజామాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్ ముదిరాజ్‌లు హనుమాన్ విగ్రహంతో పాటుగా స్వాములు అంజనేయుడి వేషధారణలతో కలసి భజన,ఊరేగింపులో పాల్గొన్నారు. హనుమాన్ నామస్మరణలతో పుర వీధులు మారు మ్రోగా యి. ఈ సందర్భంగా గ్రామంలోఆధ్యాత్మికవాతావరణంనెలకొంది.

## విగ్రహప్రతిష్ఠా మహోత్సవం ఆహ్వాన పత్రిక అందజేత



**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం గూడురు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీగురుపీఠంలోని శ్రీదత్తాత్రేయమహాస్వామి, శ్రీషిరిడిసాయిబాబా విగ్రహాల ప్రతిష్ఠా మహోత్సవం జూన్ 5వ తేదిన నిర్వహించనుండగా విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవానికి హాజరుకావాలని శ్రీగురుపీఠం ఛైర్మన్ శివకుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం మాజీ డిప్యూటి స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డికి, కుద్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, మాజీ ఎఫ్‌డీసీ ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డికి, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షులు కల్లూరి హనుమంతరావుకు ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షులు రమణాగౌడ్, మాజీ ఆత్మకమిటి ఛైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బాలమణినరేందర్ తదితరులు ఉన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సునిత లక్ష్మారెడ్డి



**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన బండారి వెంకటేశ్ వరలక్ష్మి దంపతుల కుమార్తె సుష్మిత బబ్లు వివాహం గోమారం గ్రామ శివారులోని జేకే గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ కార్యక్రమానికి ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి హాజరై నూతన వదూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షులు రమణాగౌడ్, మాజీ సర్పంచ్ పెద్దపులి రవి, సీనియర్ నాయకులు చింత స్వామి, బండారి గంగాధర్, కమ్మరి నరేందర్, బొంది శ్రీనివాస్ గౌడ్, బాసంపల్లి శ్రీధర్‌గౌడ్, బేస్త కిష్టయ్య, బేస్త నగేశ్, బుర్ర పోచాగౌడ్, బుర్ర అనీల్‌గౌడ్, గుర్రాల గణేశ్, కుమ్మరి నాగరాజు తదితరులు ఉన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ రాజీవ్ యువవికాసం పథకం ఇవ్వాలి

### బిఆర్ ఎస్ నేతల డిమాండ్

**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న రాజీవ్ యువ వికాసం పథకం లో అర్హులైన ప్రతి ఒక్కరికి అవకాశ కల్పించాలని బిఆర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిధులు ఐలేని మల్లికారున్‌రెడ్డి ,మున్సిపల్ మాజీ చైర్మెన్ సుద్దాల చంద్రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదివారం వారు హుస్నాబాద్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం యువ వికాసం కోసం 6వేల కోట్లనిధులను కేటాయించి నిరుద్యోగులైన ప్రతి పేదవాడి కొసం ప్రవేశ పెట్టిన ఈ పథకం పార్టీ కార్యకర్తలకు , పైరవికారుల కోసం కాకుండ , నిజమైన పేదల లబ్ది పొందే విధంగా అధికారులు చూడాలని యువ వికాసం పథకం కోసం ఎంతో మంది ఎదిరి సూస్తున్నారని వారికి అన్యాయం జరిగితే పోరాలే జరుగుతాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిఆర్ ఎస్ నాయకులు సూరంపెల్లి పర్శారాములు, మేకల వికాస్ యాదవు పాల్గోన్నారు.

# ఆక్సిజన్ అందించిన డిస్ట్రిబ్యూటర్‌కు

# మిగిలింది రూ.కోటి అప్పు



**బిఆర్‌ఎస్ ప్రభుత్వం నుండి బకాయి బిల్లులు**
**2021నుంచి ప్రభుత్వ బకాయి రూ.కోటి పైగానే**
**నాటి కరోనాలో ఆక్సిజన్ సిలెండర్ల సరఫరా**

**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిథి:** కరోనా బారిన పడిన, అనారోగ్యపాలైన రోగులకు, బాధితులకు ఆక్సిజన్ అందించి వారి ప్రాణాలకు రక్షణ కల్పించిన ఆక్సిజన్ సిలెంటర్ల డిస్ట్రిబూటర్‌కు ఇప్పటి వరకూ మిగిలింది కోటి రూపాయల బకాయి. నాడు కరోనా బాదితులకు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా నిద్రాహారాలు మాని ప్రమాదానికి ఎదురెళ్ళి ఆక్సిజన్ సరఫరా చేస్తూ ఉంటే నాటి బిఆర్‌ఎస్ ప్రభుత్వం నుంచి ఇదే తంతు ప్రభుత్వ బకాయి పెరుగుతూనే వస్తోంది తప్ప బిల్లులు విడుదలైన పరిస్థితులు మాత్రం లేవు. వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ శ్రీనివాస ఏజెన్సీకి చెందిన డిస్ట్రిబూటర్ బానాల శ్రీనివాసు 2021జూన్ నుంచి రూ.8,13.400తో ప్రారంభమైన 2022 మార్చి నాటికి అది రూ.29.40.600కు ప్రభుత్వ బకాయి పెరిగింది. 2022 అక్టోబర్ నుంచి ఏప్రిల్ 2025 వరకూ రూ.71.10.100 బకాయి ఉంది. నేటికి మొత్తం కలిసి రూ. 1కోటి 50వేల 700కు చేరింది. దీంతో డిస్ట్రిబూటర్ శ్రీనివాస్ అత్యవరసర సమయంలో కరోనా(కోవిడ్19)లో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా నిద్రాహారాలు మాని ఆక్సిజన్ సిలెండర్లు అందించి కరోనా నుంచి ప్రజలను కాపాడిన పరిస్థితుల్లో నేడు అప్పులపాలై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి నుంచి ఆర్‌సి నెంబర్ ఎస్1/437/2023లో మెడికల్ సూపరింటెండెంట్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్‌కు లేఖ పంపినప్పటికీ నేటి వరకూ ఆ బకాయి బిల్లులు రాలేదని డిస్ట్రిబ్యూటర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 5 సంత్సరాల నుంచి అంతరాయం లేకుండా ఆక్సిజన్ సరఫరాల చేస్తుంటే బిల్లులు చెల్లింపులో నాటి బిఆర్‌ఎస్ ప్రభుత్వం నుంచి నేటి వరకూ ఏజెన్సీకి బకాయిలు చెల్లించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారన్నది ఇక్కడ కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. ఇప్పటికైనా ఆక్సిజన్ సపఫరా బిల్లు చెల్లించకుంటే తాను పెట్టుబడి పెట్టే స్థోమత లేకపోవడంతో ఆక్సిజన్ సిలెండర్ల సరఫరా కూడా నిలిపివేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. దీంతో అత్యవసర పరిస్థితుల్లో రోగులకు ఆక్సిజన్ అందించలేకపోతే వారి ప్రాణాలకే ప్రమాదం ఏర్పడుతుంది.

**అప్పులపాలై కుటుంబం ఆర్థిక ఇబ్బందులు: డిస్ట్రిబూటర్ బానాల శ్రీనివాస్**

ఆక్సిజన్ సిలెండర్లు సరఫరా చేసి అప్పులపాలై ప్రభుత్వ బకాయిలు కోటి రూపాయలు దాటడంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోదని మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి ఆక్సిజన్ సరఫరా చేసే శ్రీనివాస్ ఏజెన్సీస్‌కు డిస్ట్రిబ్యూటర్ బానాల శ్రీనివాస్ తెలిపాడు. కోవిడ్19 సమయంలో రోజుకు కనీసం 4గంటలు కూడా నిద్రపోకుండా ఆక్సిజన్ సరఫరా చేశామని, ఆనాడు రోజుకు 60నుంచి 70సిలెండర్లు సరఫరా చేసినట్లు ఆయన తెలిపాడు. అంబులెన్స్‌లోనూ, ఆసుపత్రిలోనూ, అత్యవసర రోగులకు ప్రాణావాయువు అందించానని ఎప్పటికప్పుడు రావాల్సిన బకాయి బిల్లుల కోసం ఎదురుచూపులు చూస్తున్నట్లు ఆయన తెలిపాడు. బకాయి బిల్లులు చెల్లించకపోవడంతో అది పెరిగి పెరిగి ఇప్పటి వరకూ రూ.కోటి దాటిందని శ్రీనివాస్ తెలిపాడు. జిల్లా కలెక్టర్‌కు, సంబంధిత వైద్యశాఖ అధికారులకు, మంత్రులకు, ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నా బకాయి బిల్లులు చెల్లింపులో చలనం లేదని, ఆక్సిజన్ సిలెండర్లు హోల్‌సేల్ డీలర్‌కూడా బకాయి చెల్లించకుంటే



తనకు సరఫరా నిలిపివేస్తానని హెచ్చరిస్తూ ఉన్నా ఆయనను బతిమిలాడుకుంటూ ఆసుపత్రికి సరఫరా చేస్తున్నానని ఆయన తెలిపారు. హోల్‌సేల్ సరఫరా నిలిపివేస్తే తాను ఏమీ చేయలేని పరిస్థితని, తన బకాయి బిల్లులు కూడా ఆగిపోతే ఆర్థికంగా తన కుటుంబ పోషణే కుంటుపడే పరిస్థితి ఏర్పడుతుందని శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశాడు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆక్సిజన్ బకాయి బిల్లులు తక్షణమే విడుదల చేయాలని ఆయన విజ్ఞప్తి చేస్తున్నాడు.

## భూమాత రైతు సంక్షేమ సంఘం మండల కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/చిట్యాల :** భూమాత రైతు సంక్షేమ సంఘం చిట్యాల మండల కమిటీ ఎన్నిక కాగా మండలంలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన కొర్రి సాంబశివుడు మండల అధ్యక్షునిగా ఎన్నికైనారు. ఆదివారం చిట్యాల మండల కేంద్రం లోని వ్యవసాయ మార్కెట్ ఆవరణములో కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూమాత రైతు సంక్షేమ సంఘం జిల్లా కమిటీ అధ్యక్షుడు మేకల దశరథం ఆధ్వర్యంలో మండల కమిటీ ఎన్నుకున్నారు. భూమాత రైతు సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడుగా కొర్రి సాంబశివుడు, ఉపాధ్యక్షుడుగా సిరిపురం కుమారస్వామి, చాడ సమ్మిరెడ్డి, జనరల్ సెక్రటరీగా గుండా రవీందర్, సెక్రటరీగా వైనాల తిరుపతి, ట్రెజరీగా దూడ పాక సాంబయ్య, సభ్యులుగా గోగుల బుచ్చిరెడ్డి, కొత్తూరు రామనరసింహారెడ్డి లు ఎన్నికైనట్లు భూమాత జిల్లా అధ్యక్షుడు మేకల దశరథం తెలిపారు. సాంబశివుడు మాట్లాడుతూ కమిటీ నియమకానికి సహకరించిన జిల్లా మండల నాయకులకు కృతజ్ఞతఅభినందనలు తెలిపారు.

## కల్లు గీత కార్మిక సంఘం ఏకగ్రీవంగా ఎన్నిక



**ప్రజాపక్షం/మంగపేట :** మండలం లోని చెరుపెల్లి రెవిన్యూ లో బుచ్చంపేట గ్రామ పంచాయతీలో కల్లు గీత కార్మిక సంఘం (గౌడ్) ఆదివారం సంఘ సభ్యుల సమావేశం ఏర్పాటు చేసుకొని కల్లు గీత కార్మిక సంఘం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కల్లు గీత కార్మిక సంఘం అధ్యక్షుడుగా గడ్డం పరమేష్ గౌడ్ ఉపాధ్యక్షుడుగా మండల వెంకన్న గౌడ్ కార్యదర్శిగా బంటు రాములు గౌడ్, కోశాధికారిగా పిట్టల సాంబయ్య గౌడ్, ఎన్నిక కాగా సంఘం అధ్యక్షులు పరమేష్ గౌడ్ మాట్లాడుతూ, నా ఎన్నికకు సహకరించిన కుల సభ్యులందరికి రుణపడి ఉంటా కల్లు గీత కార్మిక సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సంఘానికి సహాయ పడుతూ బలోపేతనికి కృషి చేస్తు కల్లు గీత కార్మికుల సమస్యలు పరిస్కరిస్తానని గతంలో పని చేసిన జిల్లా మండల నాయకులను కలుకుకొని మండలానికి కోయ గౌడ సొసైటీలు వచ్చే వరకు ప్రభుత్వంతో పోరాడి సాధిస్తామని కుల సభ్యులకు హామీ ఇస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పూజారి యాకాంతం గౌడ్, గడ్డం ఉప్పలయ్య గౌడ్, మండల ఉప్పలయ్య గౌడ్, గడ్డం మల్లయ్య గౌడ్, ముత్యం నారాయణ గౌడ్, గడ్డం శ్రీహరి గౌడ్, బండపల్లి అంజయ్య గౌడ్, నక్క శ్రీనివాస్ గౌడ్, పిట్టల సత్యం గౌడ్, నక్క సైదులు గౌడ్, దీకొండ వెంకన్న గౌడ్, పొన్నెబొయిన నాగేష్ గౌడ్, ముత్యం కృష్ణ గౌడ్, మండల రమేష్ గౌడ్, పిట్టల సతీష్ గౌడ్, సంఘం మీడియా ఇంచార్జి పిట్టల బాలకృష్ణ పాల్గొన్నారు.

# 22న ఆధునీకరించిన వరంగల్ రైల్వే స్టేషన్ ప్రారంభించనున్నా ప్రధాని



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** కేంద్ర ప్రభుత్వం అమృత్ భారత్ స్టేషన్ స్కీం కింద 25.41 కోట్ల నిధులచే పునః ప్రారంభానికి సిద్ధమైన అధునాతన వరంగల్ రైల్వే స్టేషన్ భవనాన్ని ఈ నెల 22న భారత ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్ గా ప్రారంభించనున్నారని బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ తెలిపారు.ఈ సందర్భంగా వరంగల్ రైల్వే స్టేషన్ ని బిజెపి నాయకులతో కలిసి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, మాజీ పార్లమెంటు సభ్యులు అజ్మీర సీతారాం నాయక్, మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, ఆరూరి రమేష్, రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు సందర్శించడం జరిగింది.అనంతరం మీడియాను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఎయిర్పోర్ట్ తరహాలో అత్యాధునిక వసతులతో వరంగల్ రైల్వే స్టేషన్ లో విశాలమైన ఫుట్ ఓవర్ బ్రిడ్జి, ఎక్సలేటర్లు, లిఫ్టులు, ర్యాంపులు, ల్యాండ్ స్కేపింగ్, ఆధునిక ఆహారశాలలు, వాణిజ్య సముదాయాలు నిర్మించామన్నారు. 2014 15లో రూ. 258 కోట్లుగా ఉన్న తెలంగాణ రైల్వే బడ్జెట్ కేటాయింపులను కేవలం 10 సంవత్సరాల వ్యవధిలోనే 20 రెట్లు పెంచి 2024 25 నాటికి రూ.5,070 కోట్లకు చేర్చడం తెలంగాణలో రైల్వే అభివృద్ధి మీద మోదీ ప్రభుత్వానికి నిబద్ధతను తెలియజేస్తుందని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ పేర్కొన్నారు. ఇంతవరకు ఎలాంటి రైలు సౌకర్యం లేని మెదక్, సిద్దిపేట లాంటి ప్రాంతాలకు కూడా కేంద్రం కొత్తగా రైలు సౌకర్యం అందుబాటులోకి తెచ్చిందని ఆదాయపరంగా అనుకూలంగా కాకపోయినా మల్లన్న భక్తుల కోసం కొమరవెల్లిలో నూతన రైల్వే స్టేషన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్టేషన్ నిర్మాణానికి ఇటీవల శంకుస్థాపన కార్యక్రమానికి కూడా ఘనంగా నిర్వహించుకున్నామని రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్, వన్నాల వెంకటరమణ, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాబేటి వెంకట్ గౌడ్, రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు బన్న ప్రభాకర్, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ఎరుకుల రఘునా రెడ్డి, కనుకుంట్ల రంజిత్ కుమార్, మాచర్ల దీన్ దయాల్, మరియు రాష్ట్ర ఓబిసి కార్యవర్గ సభ్యులు బైరి మురళీకృష్ణ, గోగికర్ అనిల్ కుమార్ బిజెపి జిల్లా నాయకులు వివిధ మోర్చా అధ్యక్షులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాళేశ్వర అందాలను వీక్షించడానికి జాయ్ రైడ్ ఏర్పాటు




**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** భక్తులు కాళేశ్వరం అందాలను వీక్షించేందుకు అనువుగా జాయ్ రైడ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. హెలిప్యాడ్ వద్ద జాయ్ రైడ్ హెలికాప్టర్, సరస్వతి ఘాట్ ను ఆదివారం ఉదయం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భక్తులు కాళేశ్వరం అందాలను వీక్షించేందుకు అనువుగా జాయ్ రైడ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం సరస్వతి ఘాట్ ప్రాంతాలను పరిశీలించారు. ఏర్పాట్లను సమీక్షిస్తూ, వాకీటాకీ ద్వారా అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. ఆదివారం భక్తుల రద్దీ పెరుగుతుందని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అధికారులు వారి కేటాయించిన విధుల్లో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ప్రతి విభాగం అధికారులు వారి ప్రదేశాల్లో నిరంతరం పర్యవేక్షణ చేపట్టి, భద్రతా ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టంగా ఆదేశించారు. స్నాన ఘాట్స్ వద్ద పరిశుభ్రత పాటించాలని సూచించారు. భక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని, శుభ్రత, నీటి సరఫరా, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ తదితర ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశాల మేరకు సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టారు.

# రైతు చర్చా వేదికను విజయవంతం చేయాలి




**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** ఈ నెల 24వ తేదీ ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రం లోని ఇల్లందు క్లబ్ హౌస్ లో ఎన్ హెచ్ ఆర్ సి ఎన్జీవో ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే రైతు చర్చ వేదికను జిల్లాలోని రైతులతో పాటు మేధావులు ఇతర సామాజిక వర్గాలు వారు, సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ఎన్హెచ్ఆర్సిఎన్జిఓ జాతీయఅధ్యక్షుడు ఐలవేణి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రం లోని కొమురయ్య భవన్ లో ఎన్హెచ్ఆర్సి జిల్లా అధ్యక్షుడు సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఐలవేణి శ్రీనివాస్ తో పాటు రాష్ట్ర అధ్యక్షులు నక్క గంగారాము ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ నెల 24 న జిల్లా కేంద్రం లోని ఇల్లందు క్లబ్ హౌస్ రైతు చర్చ వేదిక నిర్వహించడం జరుగుతుందని చర్చా వేదికకు విశిష్ట అతిథులుగా మాజీ సిబిఐ జాయింట్ డైరెక్టర్ జెడిలక్ష్మీనారాయణ రానున్నారని తెలిపారు. రైతు బాగుపడడం కోసం ప్రభుత్వం ప్రజలు ఉద్యోగులు సామాజిక సంస్థలు తీసుకోవాల్సిన చర్యలు ఆధునికరణ వ్యవసాయం కేంద్ర వ్యవసాయం మార్కెటింగ్ సాంకేతిక వినియోగం అలాగే రైతుల హక్కులు మానవుల హక్కులపై సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ చర్చ వేదికను జిల్లాలోని రైతులు మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాల అధ్యక్షులు తదితర నాయకులు పాల్గొన్నారు.

# గంగసాని రఘుపాల్ మరణం పార్టీకి తీరని లోటు



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** సిపిఎం సీనియర్ నాయకులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటి సభ్యులు, సుదీర్ఘకాలం హైదరాబాద్ నగర కార్యదర్శిగా పనిచేసిన గంగసాని సత్యపాల్ మృతి పార్టీకి తీరని లోటని ఆ పార్టీ జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. జనగామ జిల్లా రఘునాథపల్లి మండలంలోని గబ్బెట గ్రామానికి చెందిన గంగసాని రఘుపాల్ రెడ్డి గత నాలుగు మాసాలుగా ఆనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందారు. ఈ కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. మార్స్కిస్టు నేత సుందరయ్య, లీలమ్మల పెంపకంలో పెరిగిన ఆయన 15 ఏండ్ల పాటు హైదరాబాద్ నగర కార్యదర్శిగా పనిచేస్తూ ఉద్యమ నిర్మాణంలో కీలకపాత్ర పోషించాడన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాజు, సాంబరాజు యాదగిరి, ఆహాల్య,, రమేష్, జిల్లా కమిటీ సభ్యులు గోపి, ప్రకాష్, విజేందర్,పాల్గోనారు.

# వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

**ప్రజాపక్షం/దేవరుప్పుల :** మండలంలోని పెద్దమదూర్ గ్రామానికి చెందిన బోనగిరి యాదగిరి కుమారుని వివాహం మండలంలోని చందన గార్డెన్స్‌లో జరుగగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట నాయకులు పల్లా సుందర్‌రాంరెడ్డి, దయాకర్, సోమయ్య, మండల, గ్రామ నాయకులున్నారు.

# ప్రజాదరణ ఆశ్రమంలో ఎమ్మెల్యే సతీమణి జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/జఫర్‌గడ్ :** మండల కేంద్రంలోని రేగడి తండా శివారులో గల ప్రజాదరణ ఆశ్రమంలో స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సతీమణి కడియం వినయ రాణి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మార్కెట్ వైస్ చైర్మన్ ఐలయ్య, పీఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాకర్‌రావు, నాయకులు శ్రీనివాస్, వెంకటస్వామి, ప్రభాకర్, అశోక్, నాగరాజు, డానియల్, సాంబరాజు, నాగరాజు, రవి, అనిత, పార్వతి పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**ప్రజాపక్షం/తరిగొప్పుల :** 200910బ్యాచ్ పూర్వ 10వ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం మండల కేంద్రంలోని బాలుర పాఠశాలలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. స్నేహితులు అండరు ఒకే దగ్గరికి చేరడంతో వారి ఆనందానికి అవధులు లేవు. ఈ కార్యక్రమంలో ఏడెల్లి రాకేష్‌రెడ్డి, సురేష్; రవి, కర్ణాకర్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** జిల్లా యంత్రాంగం కాళేశ్వరం లో జరుగుతున్న సరస్వతి పుష్కరాల విధుల నిర్వహణలో ఉన్నందున సోమవారం జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావొద్దని ఆయన సూచించారు.

## చిట్యాల టౌన్ అధ్యక్షుడిగా లక్ష్మణ్ గౌడ్



**ప్రజాపక్షం/చిట్యాల :** మండల కేంద్రానికి చెందిన బుర్ర లక్ష్మణ్ గౌడ్ రెండోసారి కాంగ్రెస్ పార్టీ చిట్యాల టౌన్ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు.ఆదివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు మండల కేంద్రం లోని కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకుల ఆధ్వర్యంలో బుర్ర లక్ష్మణ్ గౌడ్ రెండోసారి చిట్యాల టౌన్ అధ్యక్షునిగా ఎన్నిక జరిగిందని, సీనియర్ కాంగ్రెస్ శ్రేణులు తెలిపారు. లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు, కుటుంబ సభ్యులందరికీ పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్యాల టౌన్ ఎంపిటిసిల పరిధి ఇన్చార్జీలు, ఏఎంసీ చైర్పర్సన్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, రాష్ట్ర మహిళా కార్యదర్శి పింగిలి జ్యోతి, బీసీ సెల్ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల సీనియర్ నాయకులు మాజి సర్పంచ్లు, ఎంపీటీసీలు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.